తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
16-05-2026
శనివారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 102
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
www.siridaily.com
సిరి
People's Voice వార్తపత్రిక
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
epaper.siridaily.com
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575

## క్యాన్సర్ రహిత తెలంగాణే లక్ష్యం



- 'క్యాన్సర్ అట్లాస్' కీలక ఆయుధం: సీఎం రేవంత్ రెడ్డి
- ముప్పు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో స్క్రీనింగ్ సెంటర్లు
- జిల్లాల్లోనే ప్రత్యేక క్యాన్సర్ ఆస్పత్రుల ఏర్పాటు
- ఆరోగ్యశ్రీ కింద చికిత్సను మరింత బలోపేతం చేస్తాం

2



## ఆర్టీసీ విలీన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

- 'అపాయింటెడ్ డేట్' ప్రకటించాలని జేఏసీ విజ్ఞప్తి
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో భేటీ
- 2021 వేతన సవరణ వేగవంతం చేయాలని ఆదేశాలు
- త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్న జేఏసీ

2



# పేదల నడ్డి విరుస్తున్న బీజేపీ సర్కార్

- ఎన్నికల తర్వాతే వసూళ్ల పర్వం
- ఓటర్లను తప్పుదోవ పట్టించి ఇప్పుడు భారం మోపడం సరికాదు
- నేషనల్ లీకేజీ ఏజెన్సీగా 'నీట్'
- 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం
- ధాన్యం కొనుగోళ్లపై మాట్లాడే | నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు
- చట్టం తన పని తాను చేసుకుపోతుంది..
- మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం

**సంగారెడ్డి ప్రతినిధి, మే 15 సిరి న్యూస్**

నాలుగు రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియ ముగియగానే బీజేపీ ప్రభుత్వం తన అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని, పెట్రో ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తూ వసూళ్ల పర్వానికి తెరలేపిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు. సంగారెడ్డిలోని నిర్మల జగ్గారెడ్డి నివాసంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డిలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గినప్పుడు ఆ ప్రయోజనాన్ని ప్రజలకు అందించని కేంద్రం, ఇప్పుడు అకస్మాత్తుగా పెట్రోల్ ధరలను మూడు రూపాయలు పెంచడం దుర్మార్గమని విమర్శించారు. బెంగాల్, తమిళనాడు ఎన్నికల సమయంలో ధరలు పెరగవని చెప్పి ఓటర్లను తప్పుదోవ పట్టించారని, తీరా ఓట్లు పడ్డాక భారం మోపడం బీజేపీ కుట్రపూరిత రాజకీయాలకు నిదర్శనమని ఆరోపించారు.

మిగతా 2వ పేజీలో..

## దొంగ ఓట్లతోనే బీజేపీ నేతలు గెలిచారు"

- ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్

2



## రూ.1.21 లక్షల కోట్లు ఖర్చు చేసినా నీళ్లు ఎందుకు రాలేదు"

- పాలమూరు–కాళేశ్వరం ప్రాజెక్టులపై కవిత విమర్శలు



2

## పట్టణాల్లో భారీ సీవరేజ్ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్

- 101 యూఎల్‌బీల్లో రూ.3705 కోట్ల పనులకు అనుమతి

2

## పెట్రో ధరల పెంపు అనివార్యం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లవి పనిపాటలేని విమర్శలు

- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2




## విపత్తులను ఎదుర్కొనేందుకు ముందస్తు సన్నాహాలు

- 47 శాఖల అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశం
- రాష్ట్రవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహణకు నిర్ణయం
- ఆపద సమయంలో సమన్వయంతో పనిచేయాలని సూచనలు
- ఆపద మిత్ర వాలంటీర్లకు ఘన సత్కారం


**హైదరాబాద్, మే 15 సిరి న్యూస్:**

అకస్మాత్తుగా వచ్చే వరదలు, అడవుల్లో మంటలు, ఫ్యాక్టరీ ప్రమాదాల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాలను ఎలా నివారించాలనే అంశంపై శుక్రవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశం నిర్వహించారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ మార్గదర్శకత్వంలో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 47 శాఖల అధికారులు పాల్గొన్నారు.
విపత్తులు సంభవించిన

మిగతా 4వ పేజీలో..

## బండి భగీరథ్ పోక్సో కేసు

- సోషల్ మీడియాలో బాధిత బాలిక వివరాల ప్రచారం
- గోప్యతకు భంగం కలిగించడంపై పోలీసుల కేసులు



**హైదరాబాద్, మే 15 సిరి న్యూస్:**

బండి భగీరథ్ పోక్సో కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో బాధిత బాలిక, ఆమె తల్లి దండ్రుల ఫోటోలు, వీడియోలు వైరల్ చేసిన సోషల్ మీడియా నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లోని కొన్ని ఛానళ్లు బాధిత కుటుంబం వివరాలు బహిర్గతమయ్యేలా ఫోటోలు, వీడియోలు ప్రసారం చేశాయి. ఇవి వైరల్‌గా

మిగతా 4వ పేజీలో..



## పరువు నష్టం కలిగించేలా వార్తల ప్రసారం


- సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించిన బండి సంజయ్

**హైదరాబాద్, మే 15 సిరి న్యూస్:**

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. తనపై మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్‌లో పరువు నష్టం కలిగించేలా వార్తలు ప్రసారం చేస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. తన కుమారుడు భగీరథ్ పోక్సో కేసుతో పాటు తనపైనా దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో

మిగతా 2వ పేజీలో..

## హైదరాబాద్‌పై గ్లోబల్ కంపెనీల ఫోకస్



- ఉబెర్ భారీ లీజు ఒప్పందం
- 10 ఏళ్లకు రూ.839 కోట్ల అద్దె
- హైదరాబాద్‌లో కార్యకలాపాల విస్తరణకు ఆసక్తి
- పెట్టుబడులకు ఆకర్షణగా మారుతున్న తెలంగాణ

2



## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

జూన్ 2లోపే ఆరోగ్య కార్డులు ఇవ్వండి: సీఎస్‌ను కోరిన టీజీవోస్

4

## హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు రైల్వేశాఖతో కలిసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి



- అధికారులను ఆదేశించిన సీఎస్ రామ కృష్ణారావు

**హైదరాబాద్, సిరి న్యూస్:**

హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదిత హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర

మిగతా 2వ పేజీలో..

# దొంగ ఓట్లతోనే బీజేపీ నేతలు గెలిచారు

**హైదరాబాద్, మే 15 సిరి న్యూస్:**

“తెలంగాణలో బండి సంజయ్, కిషన్ రెడ్డి దొంగ ఓట్లతోనే గెలిచారు” అని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. 14 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ఓట్ల చోరీ జరిగిందని, బెంగాల్ ఎన్నికలే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్నికలు లేనందున ఎస్ఐఆర్ ప్రక్రియను ఏడాది పొడవున నిర్వహించాలని డిమాండ్ చేశారు.
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ మూడో దశ నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో శుక్రవారం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరిగే ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎస్ఈసీకి వినతిపత్రం అందజేశారు.
అనంతరం మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్ ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని కోరినట్లు తెలిపారు. గత 25 ఏళ్లలో ఓటర్ల సంఖ్య 1.2 కోట్లు పెరిగిందని, ఈ ప్రక్రియను తొందరపాటు లేకుండా ఒకటిన్నర నుంచి రెండేళ్ల పాటు దశలవారీగా నిర్వహించాలని సూచించారు.
జనాభా గణన, ఎస్ఐఆర్ విధులను వేర్వేరుగా నిర్వహించాలని, ఒకే అధికారికి రెండు బాధ్యతలు అప్పగించకూడదన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు 2002, 2025 నాటి ఓటర్ల జాబితాలను సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ రూపంలో అందించాలని కోరారు.
ఓటర్లపై అభ్యంతరాలు, నోటీసులకు కనీసం నెల రోజుల గడువు ఇవ్వాలని, ఓటు తొలగించే ముందు తప్పనిసరిగా ఏడు రోజుల ముందస్తు వ్రాతపూర్వక నోటీసు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఎల్ఓలు జియో ట్యాగ్ ఫొటోలతో కనీసం మూడు సార్లు గృహ సందర్శనలు నిర్వహించాలని సూచించారు. సాఫ్ట్‌వేర్ తప్పిదాల ఆధారంగా కాకుండా భౌతిక ధృవీకరణ తర్వాతే మార్పులు చేయాలని కోరారు.
ధృవీకరణకు ముందే అన్ని బూత్‌లలో బీఎల్ఏల నియామకం పూర్తి చేసి వారికి శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఫారమ్ 7 ద్వారా ఓట్ల బల్క్ తొలగింపులను కఠినంగా అరికట్టాలని, ఏఎస్‌డీ జాబితాలను రాజకీయ పార్టీలకు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు.
ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన మొత్తం సమాచారాన్ని ఈఆర్ఓ, డీఈఓ స్థాయిల్లో ఐదేళ్ల పాటు భద్రపరచాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, పేద వర్గాల ఓట్లు తొలగిపోకుండా ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు.
2002 తర్వాత తెలంగాణకు వలస వచ్చి కనీసం రెండు ఎన్నికల్లో ఓటు వేసిన వారికి అఫిడవిట్ ఆధారంగా ఓటు హక్కు కల్పించాలని మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి, నోటీసులు ఇవ్వకుండా ఓట్లు తొలగించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

---

## పట్టణాల్లో భారీ సీవరేజ్
# ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, మే15 సిరి న్యూస్:**

రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్యం, మురుగునీటి నిర్వహణ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం భారీ సీవరేజ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. తెలంగాణలో 101 యూఎల్‌బీల్లో చేపట్టనున్న ప్రాజెక్టులకు రూ.3705.75 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 కింద ఈ ప్రాజెక్టులకు టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించింది. ప్రాజెక్టులను వేగంగా, పారదర్శకంగా పూర్తి చేసేందుకు హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.
మొత్తం 101 పట్టణాలను మూడు ప్యాకేజీలుగా విభజించి టెండర్లు పిలవనున్నారు. దీనివల్ల పెద్ద కంపెనీలు పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.
సాధారణంగా భూసేకరణ పూర్తైన తర్వాతే టెండర్లు పిలుస్తారు. అయితే ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఎక్కువగా ఉండటంతో కొన్ని ప్రాంతాల్లో భూసేకరణ పెండింగ్‌లో ఉన్నా టెండర్ ప్రక్రియను నిలిపివేయొద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని స్పష్టం చేసింది.
ప్రాజెక్టుల కింద డ్రైనేజీ నెట్‌వర్క్, ఎస్టీపీల నిర్మాణంతో పాటు వాటి నిర్వహణ బాధ్యతలను కూడా నిర్మాణ సంస్థలకే అప్పగించనున్నారు. ఐదేళ్లపాటు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది.
గతంలో ప్రాజెక్టు వ్యయాన్ని రూ.3769.34 కోట్లుగా అంచనా వేయగా, సమీక్ష అనంతరం రూ.3705.75 కోట్లకు తగ్గించి పరిపాలనా అనుమతులు ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ప్రాజెక్టులను అమలు చేసేందుకు ఆర్థిక ప్రణాళిక సిద్ధం చేశారు. టెండర్లలో ఎక్కువ సంఖ్యలో బిడ్డర్లు పాల్గొనేలా ప్రీబిడ్ సమావేశాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టులు పూర్తైతే పట్టణాల్లో పారిశుధ్య ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు భూగర్భ జలాల కాలుష్యాన్ని తగ్గించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

---

## పెట్రో ధరల పెంపు అనివార్యం కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు

**హైదరాబాద్, మే 15 సిరి న్యూస్:**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకుంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆయా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దేశవ్యాప్తంగా పెట్రోలు ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయని చెప్పారు. అమెరికా, ఇరాన్ యుద్ధ ప్రభావంతోనే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు అనివార్యమైందన్నారు. అంతేకానీ ఇది ప్రజలపై భారం వేసేందుకు కాదన్నారు. క్రూడాయిల్ దిగుమతికి భారీగా ఖర్చు అవుతుందని వివరించారు. అందుకోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. పెట్రోల్, డీజిల్ లీటర్ ధరలు రూ.3కు పైగా పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. వీటి ధరలు పెంచడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైవిధంగా స్పందించారు.

---

## క్యాన్సర్ రహిత
# తెలంగాణే లక్ష్యం

**తెలంగాణ బ్యూరో,మే 15 సిరి న్యూస్:**

రాష్ట్రంలో క్యాన్సర్ రహిత సమాజం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పోరాటంలో ‘క్యాన్సర్ అట్లాస్’ ఒక శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగపడుతుందని తెలిపారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయ ముఖ్యమంత్రిని కలిసి తెలంగాణలో క్యాన్సర్ వ్యాధి స్థితిగతులపై రూపొందించిన సమగ్ర నివేదికను అందజేశారు.
ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో క్యాన్సర్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించేందుకు ఈ అట్లాస్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యాధి వ్యాప్తి మాత్రమే కాకుండా, ఆయా ప్రాంతాల్లో క్యాన్సర్ అధికంగా ఉండటానికి గల కారణాలను గుర్తించడంలో కూడా ఈ నివేదిక దోహదపడుతుందని పేర్కొన్నారు.
అట్లాస్‌లో వెల్లడైన గణాంకాల ఆధారంగా క్యాన్సర్ ముప్పు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నుంచి రక్షించే అవకాశం ఉంటుందని చెప్పారు.
క్యాన్సర్ చికిత్స కోసం హైదరాబాద్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితిని మార్చాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. బాధితులు అధికంగా ఉన్న జిల్లాల్లో ప్రత్యేక క్యాన్సర్ ఆస్పత్రులు నిర్మించి పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు.
ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రుల్లో క్యాన్సర్ చికిత్సను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలని అధికారులను ఆదేశించినట్లు సీఎం తెలిపారు. సమగ్ర నివేదికను అందించిన డాక్టర్ నోరి దత్తాత్రేయను సీఎం అభినందించారు.
కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చోంగ్థూ పాల్గొన్నారు

---

## పరువు నష్టం కలిగించేలా
# వార్తల ప్రసారం

**మొదటిపేజీ తరువాయి**



తన పేరు, ఫొటోలు, వీడియోలు వాడొద్దంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన పేరుతో ఇప్పటివరకు సోషల్ మీడియాలో, యూట్యూబ్ ఛానళ్లలో ఉన్న వీడియోలను తొలగించాలని కోర్టును బండి సంజయ్ కోరారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగేలా ప్రచారం జరుగుతోందని న్యాయస్థానానికి బండి సంజయ్ వివరించారు. ఈ క్రమంలో సోషల్ మీడియా, యూట్యూబ్, మీడియాలో బండి సంజయ్‌పై వచ్చిన కథనాలను వెంటనే తొలగించాలని సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది. తదుపరి ఆదేశాల వరకు ఎలాంటి కథనాలు ప్రసారం చేయొద్దని న్యాయస్థానం స్పష్టం చేసింది. యూట్యూబ్, సోషల్ మీడియాలో బండి సంజయ్‌కు వ్యతిరేకంగా ఉన్న పోస్టులను వెంటనే తొలగించాలని సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది

---

## హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు
# రైల్వేశాఖతో కలసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ భాగస్వామ్యంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రిపోర్టులు, ప్రాజెక్టు అమలులో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కలసి పనిచేయాలని, ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, కనెక్టివిటీ, మౌలిక వసతుల అభివృద్ధి, ఇతర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుంచి ముంబై, చెన్నై, బెంగళూరు ప్రధాన నగరాలకు అనుసంధానించే హైస్పీడ్ రైల్ ప్రాజెక్టు వలన తెలంగాణ రైజింగ్ 2047 ఎకనామిక్ గ్రోత్ కారిడార్‌గా అభివృద్ధి చెందే అవకాశం ఉందని సీఎస్ పేర్కొన్నారు. దేశంలో వేగవంతమైన రవాణా వ్యవస్థకు హైస్పీడ్ రైలు ప్రాజెక్టు నిలుస్తుందని, ప్రజల భవిష్యత్ అవసరాలకు, పారిశ్రామిక, ఐటీ, పర్యాటక రంగాల అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఉపకరిస్తుందని సీఎస్ తెలిపారు. హైదరాబాద్, పుణే, ముంబై హైస్పీడ్ రైల్ మార్గానికి సంబంధించి డీపీఆర్ సిద్ధమైందని రైల్వే అధికారులు తెలిపారు. సుమారు 671 కి.మీటర్ల మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, తెలంగాణ రాష్ట్రంలో 93 కి.మీటర్ల మేర భూసేకరణ అవసరం ఉంటుందని, అదే విధంగా హైదరాబాద్‌బెంగళూరు కారిడార్, హైదరాబాద్‌చెన్నై కారిడార్‌లో సుమారు 123 కి.మీటర్ల నిడివిలో భూసేకరణ అవసరమని, కోకాపేట, శంషాబాద్ ప్రాంతాల్లో రైల్వే డిపోలకు కొంత భూసేకరణ చేయాలని అధికారులు పేర్కొన్నారు. వీటికి సంబంధించి రోడ్లు, భవనాల శాఖ, హెచ్ఎండీఏ, జీఎంఆర్ ఎయిర్‌పోర్టు అధికారులు కేంద్ర రైల్వే ప్రాజెక్టు అధికారులతో సమన్వయం చేసుకొని హైస్పీడ్ రైలు ప్రాజెక్టుకు సహకరించాలని సీఎస్ అన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, కేంద్ర రైల్వే శాఖ అధికారులు, జీఎంఆర్ ఎయిర్‌పోర్టు అధికారులు పాల్గొన్నారు.

---

## రూ.1.21 లక్షల కోట్లు ఖర్చు చేసినా నీళ్లు ఎందుకు రాలేదు

- **పాలమూరు–కాళేశ్వరం ప్రాజెక్టులపై కవిత విమర్శలు**

**హైదరాబాద్, మే 15 సిరి న్యూస్:**

“పాలమూరు-రంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టులపై రూ.1.21 లక్షల కోట్లు ఖర్చు పెట్టినా ప్రజలకు ఎందుకు నీళ్లు రాలేదు” అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. శుక్రవారం ఓ మీడియా సంస్థ నిర్వహించిన కాన్క్లేవ్‌లో మాట్లాడిన ఆమె గత బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు.
పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 30 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పి పదేళ్లు గడిచినా చుక్కనీరు ఇవ్వలేకపోయారని దుయ్యబట్టారు. రూ.32 వేల కోట్ల అంచనాలతో ప్రారంభమైన ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం రూ.80 వేల కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు. నీటి వినియోగంలో తెలంగాణ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు.
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణలోనే అతిపెద్ద జిల్లా అయినప్పటికీ ఇప్పటికీ వలసలు కొనసాగుతున్నాయని కవిత అన్నారు. రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడిచినా ప్రజల పరిస్థితిలో మార్పు రాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.
“ఈ దేశంలో ఏ మార్పు వచ్చినా అది రాజకీయాల ద్వారానే వచ్చింది” అని కవిత వ్యాఖ్యానించారు. దేశంలోని సమస్యలపై స్పందించేది రాజకీయ నాయకులేనని, యువతను రాజకీయాలకు దూరంగా ఉంచుతున్నారని విమర్శించారు. నేపాల్‌లో జెన్ జీ ప్రభుత్వం మార్చివేసిందని గుర్తుచేశారు.
మాతో కలిసి కలవండి అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ వీళ్లు ఎప్పటి నుంచో కలిసి ఉన్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ సీఎం అని తాము ముందే చెప్పామని పేర్కొన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టుల విషయంలో కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని విమర్శించారు.

---

# ఆర్టీసీ విలీన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**హైదరాబాద్, మే 15 సిరి న్యూస్:**

ఆర్టీసీ సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్ల మేరకు విలీన ప్రక్రియను తక్షణమే పూర్తి చేసి ‘అపాయింటెడ్ డేట్’ ప్రకటించాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను జేఏసీ ప్రతినిధులు కలిసి తమ డిమాండ్లను వినిపించారు.
విలీన ప్రక్రియలో జేఏసీ సూచించిన విధివిధానాలను పరిగణనలోకి తీసుకోవాలని, ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.
దీనిపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. సమ్మె చర్చల సమయంలో మంత్రుల కమిటీ, ఐఏఎస్ అధికారుల కమిటీతో కార్మిక సంఘాలు చర్చించి అంగీకరించిన అంశాలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. విలీనం అంశాన్ని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
2021 వేతన సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే అన్ని డిపోల్లో అధికారులు కార్మిక సంఘాలతో స్నేహపూర్వక వాతావరణంలో పనిచేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
మంత్రితో భేటీ అనంతరం జేఏసీ నాయకులు అత్యవసర సమావేశం నిర్వహించారు. విలీన ప్రక్రియలో జాప్యం జరగకుండా చూడాలని కోరుతూ త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేయాలని నిర్ణయించారు.
మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన వారిలో జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండీ మౌలానా, కోకన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరి తదితరులు ఉన్నారు.

---

# హైదరాబాద్‌పై గ్లోబల్ కంపెనీల ఫోకస్

**హైదరాబాద్, సిరి న్యూస్**

హైదరాబాద్ నగరం అంతర్జాతీయ కంపెనీలకు ప్రధాన వ్యాపార కేంద్రంగా వేగంగా ఎదుగుతోంది. ప్రపంచ స్థాయి టెక్నాలజీ సంస్థలు తమ కార్యాలయాల విస్తరణకు భాగ్యనగరాన్ని ఎంపిక చేసుకుంటుండటంతో నగర రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త ఊపు కనిపిస్తోంది. ఇప్పటికే పలు దిగ్గజ సంస్థలు భారీ స్థాయిలో కార్యాలయ స్థలాలను లీజుకు తీసుకోగా, తాజాగా ఉబెర్ కూడా ఆ జాబితాలో చేరింది. రైడ్ సేవల సంస్థ ఉబెర్ హైదరాబాద్‌లో ఏకంగా 9 లక్షల చదరపు అడుగులకు పైగా ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకుంది. మీనాక్షి ఎకో పార్క్ టవర్-1లో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ ఒప్పందం 2026 జనవరి 9 నుంచి అమల్లోకి రానుండగా, పదేళ్లపాటు కొనసాగనుంది. మొత్తం అద్దె విలువ సుమారు రూ.839 కోట్లుగా ఉండనున్నట్లు సమాచారం. నెలకు సుమారు రూ.5.86 కోట్ల అద్దె చెల్లించేలా ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. చదరపు అడుగుకు రూ.65 చొప్పున అద్దె నిర్ణయించగా, ప్రతి మూడు సంవత్సరాలకు 15 శాతం పెంపు ఉండనుంది. దీనికోసం ఉబెర్ రూ.35 కోట్లకు పైగా సెక్యూరిటీ డిపాజిట్ కూడా చెల్లించినట్లు సమాచారం. హైదరాబాద్‌లో ఇప్పటికే పలు అంతర్జాతీయ సంస్థలు తమ కార్యకలాపాలను విస్తరించాయి. నెట్‌ఫ్లిక్స్, మెటా, యాపిల్ వంటి కంపెనీలు కూడా భారీ స్థాయిలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయి. దీంతో ఐటీ, కార్పొరేట్ రంగాల్లో హైదరాబాద్ ప్రాధాన్యం మరింత పెరుగుతోంది.

---

# పేదల నడ్డి విరుస్తున్న బీజేపీ సర్కార్

- **బీఆర్ఎస్‌లా చట్టాలను చుట్టాలుగా చేసుకోం**

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్ర ప్రజల బాగు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంటే, ప్రజల మధ్య చిచ్చు పెట్టడమే బీజేపీ ఏకైక లక్ష్యంగా మారిందని మంత్రి ఎద్దేవా చేశారు.

**రైతులపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదు**

ధాన్యం కొనుగోళ్ల విషయంలో బీఆర్ఎస్ చేస్తోన్న ఆందోళనలపై మంత్రి ఘాటుగా స్పందించారు. గతంలో తరుగు పేరిట రైతులను నిలువునా ముంచిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదేనని, వారికి రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యం మార్కెట్‌కు వచ్చిందని, లారీలు రావడం కొన్ని సందర్భాల్లో ఆలస్యమైనా దాన్ని అదనుగా తీసుకుని రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ప్రతి రెండు రోజులకు ఒకసారి సమీక్ష చేస్తున్నారని, రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.




**నీట్ ఎగ్జామ్ నేషనల్ లీకేజీ ఏజెన్సీగా మారింది**

దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న నీట్ పరీక్షా పేపర్ల లీకేజీపై మంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నీట్ ఏజెన్సీ కాస్తా 'నేషనల్ లీకేజీ ఏజెన్సీ'గా మారిందని, సుమారు 23 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆడుకుంటోందని ఆరోపించారు. ఏళ్ల తరబడి కష్టపడి చదివిన విద్యార్థులకు కేంద్రం సమాధానం చెప్పాలని, ఈ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**సమిష్టి నిర్ణయాలతోనే పాలన**

రాష్ట్ర ప్రభుత్వ పాలనపై స్పందిస్తూ.. సీఎం, మంత్రులం అందరం కలిసికట్టుగా నిర్ణయాలు తీసుకుంటున్నామని, కాలుష్య నివారణ కోసమే హిల్ట్ పాలసీని తీసుకువచ్చామని మంత్రి వివరించారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకు అన్ని వర్గాల ప్రజలు స్నేహపూర్వకంగా ఉండాలని తాము కోరుకుంటున్నామని, తెలంగాణ విజ్ఞానవంతుల భూమి అని, ఇక్కడ బీజేపీ విభజన రాజకీయాలు సాగవని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలా చట్టాలను చుట్టాలుగా మార్చుకునే అలవాటు తమకు లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## సంపాదకీయం




# ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ ప్రశ్నార్థకం

నేటి సమాజంలో సాంకేతిక విప్లవం, ఆర్థికవృద్ధి వేగంగా దూసుకుపోతున్నప్పటికీ, సామాజిక సయోధ్య, రాజకీయ జవాబుదారీతనం విషయంలో ఆందోళనకరమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకవైపు డిజిటల్ యుగంలో సోషల్ మీడియా సమాచార మార్పిడికి వేదికగా మారుతుంటే, మరోవైపు అదే వేదికలు తప్పుడు ప్రచారాలకు, వ్యక్తిగత దూషణలకు, రాజకీయ ప్రతీకారాలకు అస్త్రాలుగా మారుతున్నాయి. ఇటీవలి కాలంలో నాయకుల చుట్టూ ముసురుతున్న చట్టపరమైన కేసులు, రాజకీయ వివాదాలు ప్రజాస్వామ్య వ్యవస్థల విశ్వసనీయతను పరీక్షకు గురి చేస్తున్నాయి.సమాజంలో మహిళలు, మైనర్ బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం లేదా వాటి అమలులో పక్షపాతం చూపడం చట్ట వ్యతిరేక సంస్కృతికి దారితీస్తుంది. నేరస్థులకు సామాజిక, రాజకీయ అండదండలు లభించినప్పుడు సామాన్యుడికి న్యాయవ్యవస్థపై నమ్మకం సన్నగిల్లుతుంది. న్యాయం అందించడంలో జాప్యం జరిగితే, అది బాధితులకు అన్యాయం చేసినట్లే అనే సత్యాన్ని పాలకులు, దర్యాప్తు సంస్థలు గుర్తించాలి. చట్టం ముందు అందరూ సమానులే అనే రాజ్యాంగ సూత్రం మాటల్లో కాకుండా చేతల్లో కనిపించాలి. నేరాలపై విచారణ రాజకీయ ప్రభావాలకు లోనవకుండా, పారదర్శకంగా, వేగంగా సాగాలి. పౌర సమాజం కేవలం మూగ ప్రేక్షకుడిగా మిగిలిపోకుండా, అరాచకాలను ప్రశ్నించే శక్తులుగా ఎదగాలి. రాజకీయాలు ఎన్నికల గెలుపోటములకు, వ్యక్తిగత ప్రతీకారాలకు మాత్రమే పరిమితం కాకూడదు. ప్రజాస్వామ్య ముసుగులో సాగుతున్న వికృత రాజకీయ క్రీడకు స్వస్తి పలికి, నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి పునాది వేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. అధికారంలో ఉన్నవారైనా, ప్రతిపక్షంలో ఉన్నవారైనా ప్రజల నమ్మకాన్ని కాపాడటమే పరమావధిగా పనిచేసినప్పుడే దేశానికి, రాష్ట్రానికి నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది.

# లారీల కొరతతో రోడ్డెక్కిన అన్నదాతలు

- కొనుగోలు కేంద్రాలలో రోజుల తరబడి దాన్యం నిలువలు
- మొలకెత్తిన ధాన్యంతో రహదారిపై రాస్తారోకో
- కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తరలింపులో ప్రభుత్వం విఫలం

**నర్సాపూర్ మే 15: (సిరి న్యూస్)**




దేశానికి వ్యవసాయం వెన్నెముక లాంటిది ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు అని అంటారు.రైతులు ఎంతో కష్టపడి ఆరుగాలం పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొస్తే కొనుగోలు కేంద్రాలలో లారీలు సరిగ్గా రావడంలేదని శుక్రవారం అన్నదాతలు రోడ్డు ఎక్కారు మొలకెత్తిన ధాన్యంతో నర్సాపూర్ చౌరస్తా లో జాతీయ రహదారిపై నిరసన తెలిపారు నర్సాపూర్ మండలంలో వివిధ గ్రామాల రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు ఐకెపి ,సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దాదాపు నెల రోజులు గడుస్తున్నా ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు పంట పండించిన సమయం కంటే కొనుగోలు సమయమే ఎక్కువగా అవుతుందని వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి మొలకలు వస్తాయని కష్టపడి పండించిన ధాన్యం వర్షాలతో నీటిపాలు అవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు తడిసిన ధాన్యంను తరగు పేరుతో మిల్లర్లు కొనుగోలు చేయకపోవడంతో నష్టం వాటిల్లుతుందని కేంద్రాలలో సరైన సౌకర్యాలు కూడా లేవని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు అని చెప్తున్నా అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు రైస్ మిల్లుల దగ్గర లారీలు రోజుల తరబడి ఉంటున్నాయి తొందరగా లారీలలో ఉన్న ధాన్యం బస్తాలను కాలి చేయకుండా రైస్ మిల్లర్లు జాప్యం చేస్తున్నారు ఈ జాప్యంతో రైతులకు తరుగుతో నష్టం జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు ఎమ్మార్వో శ్రీనివాస్ ఎస్ఐ రంజిత్ కుమార్ చొరవ తీసుకొని కేంద్రాలకు లారీలను త్వరగా పంపిస్తామని రైతులకు నచ్చజెప్పి చెప్పడంతో ఆందోళన విరమించారు




# బాలాజీ హాస్పిటల్ వైద్యుల అరుదైన శస్త్ర చికిత్స

- బీపీ, పల్స్ లేని మహిళకు ప్రాణదానం.
- రప్చర్డ్ ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ క్లిష్టమైన సర్జరీ విజయవంతం.

**రామాయంపేట, మే 15 (సిరి న్యూస్)**



మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని బాలాజీ హాస్పిటల్‌లో అరుదైన వైద్య విజయం నమోదైంది. అత్యంత ప్రాణాపాయ స్థితిలో, కనీసం బీపీ, పల్స్ (నాడి) కూడా కొట్టుకోని స్థితిలో ఆసుపత్రికి వచ్చిన ఒక మహిళకు వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి పునర్జన్మ ప్రసాదించారు. స్థానికంగా ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారడంతో పాటు వైద్యులపై ప్రశంసల జల్లు కురుస్తోంది.కామారెడ్డి జిల్లా, తాడ్వాయి మండలం, నందివాడ గ్రామానికి చెందిన 24 ఏళ్ల రచన అనే మహిళ తీవ్ర కడుపునొప్పి, అస్వస్థతతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు మొదట ఆమెను, గురువారం కామారెడ్డిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ ఆమె పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఆసుపత్రికి రెఫర్ చేశారు.హైదరాబాద్ తరలిస్తున్న మార్గమధ్యంలోనే రచన ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించింది. ఆమె స్పృహ కోల్పోయే స్థితికి చేరుకోవడంతో, సమయం వృధా చేయకుండా కుటుంబ సభ్యులు వెంటనే మెదక్ జిల్లా రామాయంపేటలోని బాలాజీ హాస్పిటల్‌కు తరలించారు.

**బీపీ, పల్స్ లేని మహిళకు ప్రాణదానం.**

ఆసుపత్రికి చేరే సమయానికి మహిళకు బీపీ, పల్స్ రేటు పూర్తిగా పడిపోయి, పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారింది. దీంతో బాలాజీ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ హేమరాజ్ సింగ్ తన వైద్య బృందంతో కలిసి వెంటనే అప్రమత్తమయ్యారు. అత్యవసరంగా స్కానింగ్, రక్తపరీక్షలు నిర్వహించగా, ఆమెకు "రప్చర్డ్ ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ" అయినట్లు నిర్ధారణ అయ్యింది.గర్భాశయం వెలుపల పెరిగిన గర్భం ఒక్కసారిగా పగిలిపోవడంతో, ఆమె కడుపులో దాదాపు మూడు లీటర్ల మేర అంతర్గత రక్తస్రావం జరిగినట్లు వైద్యులు గుర్తించారు. పరిస్థితి క్షణక్షణం విషమిస్తుండటంతో, క్షణం కూడా ఆలస్యం చేయకుండా డాక్టర్ హేమరాజ్ సింగ్ నేతృత్వంలోని బృందం తక్షణమే అత్యవసర శస్త్రచికిత్స (ఎమర్జెన్సీ సర్జరీ) ప్రారంభించింది.

**డాక్టర్ హేమరాజ్ సింగ్ సమయస్ఫూర్తితో దక్కిన ప్రాణం.**

ఎంతో క్లిష్టమైన ఈ ఆపరేషన్‌ను డాక్టర్ హేమరాజ్ సింగ్ అత్యంత ప్రతిభావంతంగా నిర్వహించి, రక్తస్రావాన్ని అరికట్టి మహిళ ప్రాణాలను కాపాడారు. సరైన సమయానికి డాక్టర్ అందుబాటులో ఉండి, తక్షణమే స్పందించి చికిత్స అందించడం వల్లే మహిళ ప్రాణాపాయ స్థితి నుండి బయటపడిందని వైద్యులు వెల్లడించారు. ఇలాంటి ప్రాణాపాయ ఎక్టోపిక్ కేసులను నిర్వహించడంలో డాక్టర్ హేమరాజ్ సింగ్‌కు విశేష అనుభవం ఉంది. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా ఆయన తన సమయస్ఫూర్తితో వ్యవహరించి ఎంతోమంది ప్రాణాలను కాపాడారు" అని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. శస్త్రచికిత్స అనంతరం ప్రస్తుతం రచన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆమె వేగంగా కోలుకుంటున్నట్లు వైద్యులు స్పష్టం చేశారు. ఒకవేళ సరైన సమయానికి చికిత్స అందకపోయి ఉంటే ప్రాణాలు నిలవడం కష్టమయ్యేదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలోనే ఇలాంటి అరుదైన, అత్యంత క్లిష్టమైన అత్యవసర శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాన్ని నిలబెట్టిన డాక్టర్ హేమరాజ్ సింగ్ సేవలను, ఆయన వైద్య వృత్తి పట్ల ఉన్న అంకితభావాన్ని పలువురు అభినందిస్తున్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ఘనంగా గ్రంథాలయ దినోత్సవం



- ఎడ్యుకేషన్ డే సందర్భంగా పుస్తక ప్రదర్శన

**వెల్దుర్తి మే 15( సిరి న్యూస్):**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెదక్ జిల్లా వెల్దుర్తి మండల శాఖా గ్రంథాలయంలో శుక్రవారం ఎడ్యుకేషన్ డే సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి హాజర య్యారు.ఈ సందర్భంగా ఆమె గ్రంథాలయాల ప్రాముఖ్యత, పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, యువతకు మోటివేషన్ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండే ఆదర్శ్ ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కిష్టా గౌడ్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ముక్తాబాయ్, నాయకులు శ్రీనివాస్,జిల్లా గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, సీనియర్ సిటిజన్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బైక్ దొంగ అరెస్ట్..

- మూడు వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు
- ఎస్ఐ బృందాన్ని అభినందించిన ఎస్పీ

**సంగారెడ్డి, మే 15 (సిరి న్యూస్):**

రాయికోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాలు మరియు ఆటోల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ నెల 9వ తేదీన సంగాపూర్ గ్రామానికి చెందిన కాపాడి సుమన్ గౌడ్ తన ఇంటి ఎదుట పార్క్ చేసిన బైక్ చోరీకి గురైందని ఫిర్యాదు చేయగా, రాయికోడ్ ఎస్ఐ ఎం. చైతన్య కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ కెమెరాలు మరియు సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్న పోలీసులు, విచారణలో భాగంగా అతని వద్ద నుండి ఒక బైక్ మరియు రెండు ఆటో రిక్షాలను స్వాధీనం చేసుకున్నారు. కేసును వేగంగా ఛేదించి వాహనాలను రికవరీ చేసిన ఎస్ఐ చైతన్య కిరణ్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రత్యేకంగా అభినందించారు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.



# పేదల నడ్డి విరుస్తున్న బీజేపీ సర్కార్

- ఎన్నికల తర్వాతే వసూళ్ల పర్వం
- ఓటర్లను తప్పదోవ పట్టించి ఇప్పుడు భారం మోపడం సరికాదు
- నేషనల్ లీకేజీ ఏజెన్సీగా 'నీట్'
- 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం
- ధాన్యం కొనుగోళ్లపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు
- చట్టం తన పని తాను చేసుకుపోతుంది..
- బీఆర్ఎస్‌లా చట్టాలను చుట్టాలుగా చేసుకోం
- మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం

**సంగారెడ్డి ప్రతినిధి, మే 15 (సిరిన్యూస్):**





నాలుగు రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియ ముగియగానే బీజేపీ ప్రభుత్వం తన అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని, పెట్రో ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తూ వసూళ్ల పర్వానికి తెరలేపిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు. సంగారెడ్డిలోని నిర్మల జగ్గారెడ్డి నివాసంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డిలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గినప్పుడు ఆ ప్రయోజనాన్ని ప్రజలకు అందించని కేంద్రం, ఇప్పుడు అకస్మాత్తుగా పెట్రోల్ ధరలను మూడు రూపాయలు పెంచడం దుర్మార్గమని విమర్శించారు. బెంగాల్, తమిళనాడు ఎన్నికల సమయంలో ధరలు పెరగవని చెప్పి ఓటర్లను తప్పుదోవ పట్టించారని, తీరా ఓట్లు పడ్డాక భారం మోపడం బీజేపీ కుట్రపూరిత రాజకీయాలకు నిదర్శనమని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల బాగు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంటే, ప్రజల మధ్య చిచ్చు పెట్టడమే బీజేపీ ఏకైక లక్ష్యంగా మారిందని మంత్రి ఎద్దేవా చేశారు.

**రైతులపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదు**

ధాన్యం కొనుగోళ్ల విషయంలో బీఆర్ఎస్ చేస్తోన్న ఆందోళనలపై మంత్రి ఘాటుగా స్పందించారు. గతంలో తరుగు పేరిట రైతులను నిలువునా ముంచిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదేనని, వారికి రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యం మార్కెట్‌కు వచ్చిందని, లారీలు రావడం కొన్ని సందర్భాల్లో ఆలస్యమైనా దాన్ని అదనుగా తీసుకుని రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ప్రతి రెండు రోజులకు ఒకసారి సమీక్ష చేస్తున్నారని, రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.

**నీట్ ఎగ్జామ్ నేషనల్ లీకేజీ ఏజెన్సీగా మారింది**

దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న నీట్ పరీక్షా పేపర్ల లీకేజీపై మంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నీట్ ఏజెన్సీ కాస్తా 'నేషనల్ లీకేజీ ఏజెన్సీ'గా మారిందని, సుమారు 23 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆడుకుంటోందని ఆరోపించారు. ఏళ్ల తరబడి కష్టపడి చదివిన విద్యార్థులకు కేంద్రం సమాధానం చెప్పాలని, ఈ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**సమిష్టి నిర్ణయాలతోనే పాలన**

రాష్ట్ర ప్రభుత్వ పాలనపై స్పందిస్తూ.. సీఎం, మంత్రులం అందరం కలిసికట్టుగా నిర్ణయాలు తీసుకుంటున్నామని, కాలుష్య నివారణ కోసమే హిల్ట్ పాలసీని తీసుకువచ్చామని మంత్రి వివరించారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకు అన్ని వర్గాల ప్రజలు స్నేహపూర్వకంగా ఉండాలని తాము కోరుకుంటున్నామని, తెలంగాణ విజ్ఞానవంతుల భూమి అని, ఇక్కడ బీజేపీ విభజన రాజకీయాలు సాగవని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలా చట్టాలను చుట్టాలుగా మార్చుకునే అలవాటు తమకు లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## గ్రంథాలయాలను యువత సద్వినిగం చేసుకోవాలి



**పాపన్నపేట మే 15 (సిరి న్యూస్) :**

శుక్రవారం మండల కేంద్రంలోని పాపన్నపేట గ్రంథాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఐదవ రోజు విద్యా వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శనను ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ గ్రంథాలయాలు నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పుస్తక పఠనం ద్వారావిజ్ఞానంపెంపొందడంతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా సాధ్యమవుతుందని అన్నారు.ప్రస్తుతం డిజిటల్ యుగంలో కూడా పుస్తకాల ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని, ప్రతి విద్యార్థి చదివే అలవాటు పెంపొందించుకోవాలని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు మహేష్,నాయకులు ఖలీం, రాములు, శ్రీను గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**తూప్రాన్ మే 15 సిరి న్యూస్**

తూప్రాన్ మండలం కోనయ్య పల్లి గ్రామంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డా. ఏ. వి .రామాంజనేయులు ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ అటవీ వ్యవసాయ ఆధారిత సేంద్రియ పద్ధతులను పాటించడం వలన నేల సారము, ఉత్పాదకత కర్బనస్థిరీకరణ పెరగడమే కాకుండ వాతావరణం లో వచ్చే పెను మార్పుల వలన కలిగే అనర్థాలను కూడా తగ్గించుకోవచ్చు అని తెలియచేసారు. అడవి పందులు కోతుల వలన కలిగే నష్టాలను తగ్గించుకునే మార్గాలను రైతులకు వివరించారు. వాతావరణ సమతుల్యతకు నాణ్యమైన మానవ మనుగడకు ప్రతి ఒక్కరు వంద చెట్లు నాటవలసిందిగా కోరారు. అధిక యూరియా పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని తద్వారా వాతావరణాన్ని రక్షించాలని ప్రేమ్ వ్యవసాయ శాస్త్రవేత్త కోరారు.పంటల వైవిధ్య కరణలో భాగంగా ఆయిల్ పామ్ తోటలు పెంచి ఆరు తడి పంటలను అంతర పంటల సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి పి. గంగమల్లు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె పాండు ఉపసర్పంచ్ జే సురేష్ గ్రామ రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రగతి నివేదిక

### గ్రంథాలయ వారోత్సవాలు

**కొల్చారం మే 15( సిరి న్యూస్)**



మండల కేంద్రమైన కొల్చారంలో ప్రజా పాలన ప్రగతి నివేదికలు భాగంగా గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఐదవ రోజు గురువారం నాడు లైబ్రరీ డే సందర్భంగా స్థానిక సర్పంచ్ దేవన్న గారి శేఖర్ మండల విద్యాధికారి ఉమా రాణి స్థానిక లైబ్రేషన్ ఉమా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్ ఆశన్న గారి శ్రీశైలం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తీరిన నీటి కష్టాలు మురిసిన జనం

### నీటి కష్టాల నుండి శాశ్వత విముక్తి
### ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు
### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**అమీన్ పూర్ మే 15 సిరి న్యూస్**

బీరంగూడ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో గల లేక్ వ్యూ కాలనీలో శుక్రవారం రక్షిత మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో నూతన బోర్లు, ట్యాంకర్లు సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, జలమండలి జీఎం శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం శివ, ఇంజనీరింగ్ డిఈ వెంకటరమణ, కాలనీ అధ్యక్షుడు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట పీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ

- **మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్**

**పాపన్నపేట్ మే 15 (సిరి న్యూస్) :**




మెదక్ జిల్లా పాపన్నపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల స్థితి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, బాధితుల సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా సేవాభావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు.గ్రామాల్లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, రాత్రి వేళల్లో పహారా నిర్వహణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రజల్లో భద్రతాభావం పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, ఫేక్ వార్తలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో డీసీఆర్బి ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ మోడ్ లో ధాన్యం ఆన్ లోడింగ్ చేయాలి

- **ధాన్యం దిగుమతులలో రైస్ మిల్లర్ల నిర్లక్ష్యాన్ని సహించం.**
- **కొనుగోలు కేంద్రాల దగ్గర స్టాక్ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి.**
- **కేంద్రాలకు వచ్చే ధాన్యాంని బట్టి రవాణా శాఖ అధికారులు సరిపడా ట్రక్లను సమాకూర్చాలి.**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ మే,15(సిరిన్యూస్)**






జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతి ప్రక్రియను మిషన్ మోడ్ లో వేగవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతులు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ నగేష్,అదనపు ఎస్పీ విక్రాంత్ సింగ్ , ఆర్డీవోలు,సివిల్ సప్లై, కోపరేటివ్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు పోలీస్, డి ఆర్ డి ఓ అధికారులతో కలెక్టరేట్ కార్యాలయం నుండి గూగుల్ మీట్ ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు .జిల్లాలో రైతులు ఇబ్బందులు పడకుండా కేంద్రాలకు వచ్చే ధాన్యాంని బట్టి రవాణా శాఖ అధికారులు సరిపడా ట్రక్లను సమకూర్చాలన్నారు. వరి కొనుగోలు, దిగుమతి ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రస్తుతం కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిషన్ మోడ్ లో మిల్లులకు తరలించాలని, ధాన్యం దిగుమతుల విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో తూకం, రవాణా, గన్నీ బ్యాగుల సరఫరా, హమాలీల ఏర్పాటు వంటి అంశాల్లో అలక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు.రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని,అవసరమైతే హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు.కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఆధ్వర్యంలో హమాలీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వరి ధాన్యం దిగుమతి త్వరిత గతిన చేపట్టాలని తెలిపారు. రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేయాలని తెలిపారు.ఈ గూగుల్ మీట్లో జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, డిఆర్డిఓ,పిడి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసు అకాడమీ – గీతం కౌటిల్యా స్కూల్ ఎంవోయూ

- **ప్రజా విధానం, పోలీసింగ్ రంగాల్లో సంయుక్త సహకారం**
- **పోలీసు అధికారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు**
- **సైబర్ భద్రత, మానవ హక్కులు, నాయకత్వ అభివృద్ధిపై ఫోకస్**

**రామచంద్రపురం,(పటాన్చెరు), మే 15 (సిరి న్యూస్):**



విద్యా సంస్థలు, చట్ట అమలు వ్యవస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కెఎస్‌పీపీ) మరియు రాజా బహద్దూర్ వెంకట్ రామిరెడ్డి (ఆర్బీవీఆర్ఆర్) తెలంగాణ పోలీసు అకాడమీ శుక్రవారం అవగాహనా ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నాయి.హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిష్ట్, గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్ ఎంవోయూ పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విధాన పరిశోధన, పరిపాలన అధ్యయనాలు, నాయకత్వ అభివృద్ధి, సామర్థ్య నిర్మాణంలో ఇలాంటి భాగస్వామ్యాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ భాగస్వామ్యం ద్వారా ప్రజా విధానం, పరిపాలన, చట్ట అమలు పద్ధతులు, నాయకత్వ నైపుణ్యాలపై జ్ఞాన మార్పిడి, సామర్థ్య పెంపు కార్యక్రమాలు చేపట్టనున్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, కార్యశాలలు, చర్చాగోష్ఠులు, సదస్సులు నిర్వహించనున్నారు. అలాగే కెఎస్‌పీపీ అధ్యాపకులు తమ విద్యా నైపుణ్యాన్ని పోలీసు అకాడమీ శిక్షణా కార్యక్రమాలకు అందించనున్నారు.సైబర్ చట్టం, సైబర్ భద్రత, మానవ హక్కులు, రాజ్యాంగ చట్టం, ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, నిర్వహణ వంటి కీలక అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సమకాలీన పోలీసింగ్, పరిపాలనా సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు వివిధ రంగాల సమన్వయంతో పనిచేయడం ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమ ప్రారంభంలో తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్–సర్వీస్) జి. కవిత స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం డిప్యూటీ డైరెక్టర్ (ఓడీ) పి. శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమం విద్యా, పోలీసు వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. కార్యక్రమంలో కెఎస్‌పీపీ జనరల్ మేనేజర్ (ప్రోగ్రామ్స్) శివాంగి శర్మ, ప్రోగ్రామ్స్ మేనేజర్ (ఎంపీపీ) శివాంగి పాండే తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**సదాశివపేట. మే 15. (సిరి న్యూస్)**

సదాశివపేట మండలంలోని కంబాలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇందూరి భారతమ్మ బాబు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రావడం జరిగింది. రైతులకు కేంద్రీయ ఎరువులను ఎక్కువగా ఉపయోగించి రసాయనాలు తగ్గించి మట్టి పరీక్షలు చేయించి రైతులు అధిక లాభసాటిగా దిగుబడులు చేయాలని సూచించారు. ఎక్కువగా పప్పు దినుసులు పండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పార్వతమ్మ ఆంజనేయులు, వార్డ్ మెంబర్స్ కుమ్మరి ఆంజనేయులు, పసుల ప్రభు, బేలూరి ప్రభాకర్ రెడ్డి, సయ్యద్ ఆఫ్రీన్ బేగం, గ్రామ ఏఈఓ మనోహర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ రైతులు బొయిని రవీందర్, సయ్యద్ రసూల్, కుమ్మరి రంగయ్య, కుమ్మరి భగవంతు, తలారి జంగయ్య, తలారి శ్రీనివాస్, కుమ్మరి సుధాకర్, కుమ్మరి నర్సింలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో విజయవంతం చేయడం జరిగింది.



# మున్సిపల్ 2వ సాధారణ సమావేశం




**తూప్రాన్ మే 15 సిరి న్యూస్**

తూప్రా మున్సిపల్ పాలకవర్గ 2వ సాధారణ సమావేశం శుక్రవారం చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశీ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి.రూ.35.70.000/లక్షలకు కౌన్సిల్ ఆమోదించారని మున్సిపల్ కార్యాలయంలో సంబంధించిన కంప్యూటర్స్ ప్రింటర్స్ కు తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ వద్ద వర్మి కంపోస్ట్ వర్మి కంపోస్ట్ షెడ్డు నిర్మాణానికి సీసీ కెమెరాల ఏర్పాటులకు పట్టణంలోని ఓపెన్ జిమ్ మరమతులకు శివాలయం చౌరస్తా నుండి నర్సాపూర్ చౌరస్తా వరకు డివైడర్ లో పూల మొక్కలు నాటడానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాను కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు

# గుమ్మడిదలలో రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ హాజరు
- కార్యక్రమాలను విజయవంతం చేయాలి : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు

**గుమ్మడిదల మే 15 (సిరి న్యూస్ ):**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న రూ.15 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ హాజరుకానున్నట్లు గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుమ్మడిదల మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, మంచినీటి సదుపాయాల విస్తరణతో పాటు ప్రజలకు అవసరమైన పలు మౌలిక వసతుల పనులను చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాలకు మండల, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత మరియు ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో స్థానిక కౌన్సిలర్ నరేందర్ రెడ్డి, కానుకుంట సర్పంచ్ పెంటారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, వీరారెడ్డి, గోవర్ధన్ గౌడ్, అంజాద్ ఖాన్, జయ శంకర్ గౌడ్, కుమ్మరి వెంకటేష్, ఆకుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట. మే 15. (సిరి న్యూస్)**

సదాశివపేట మండలంలోని గ్రామాలలో బాబిలిగామ, ఆత్మకూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇంటి ప్రవేశాలకి హాజరైన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు. చాట్ల సిద్దన్న, సేవాదళ్ అధ్యక్షులు సందీప్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, ఆత్మకూరు సర్పంచ్ నికిత బింబాదర్ చారి, ఉప సర్పంచ్ అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యూసుఫ్, బాబిలిగామ మాజీ సర్పంచ్ గోపాల్, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మండల నాయకులు మాణిక్ రెడ్డి ,నర్సింలు, రాజు, చింటూ గౌడ్, బసవరాజ్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.బొబ్బిలిగామ లబ్ధిదారులు ఎం మనోహర కృష్ణ , ఆత్మకూర్ లబ్ధిదారులు శివమ్మ భూమయ్య, ఈ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడంతో చాలా ఆనందం వ్యక్తం చేశారు.

# పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంస పత్రాలు.
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.

**మెదక్ మే,15(సిరిన్యూస్)**





జిల్లా లో పెండింగ్ కేసులపై ప్రత్యేక ధ్రుష్టి సారించాలని జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.జిల్లా పోలీసు అధికారులతో కలిసి అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసులు, మిస్సింగ్ కేసులు, ఎన్‌బీడబ్ల్యూ , ఎస్సీ/ఎస్టీ కేసుల పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. ప్రతి కేసు స్థితిగతులను తెలుసుకుని పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో వేగం పెంచడంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి కేసును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ చేసి త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, సున్నితమైన ఎస్సీ/ఎస్టీ కేసుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు."విసిబుల్ పోలీసింగ్ చేయాలని,ఫోటో పోలీసింగ్ కాదు" అని ఎస్పీ అధికారులకు సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా క్షేత్రస్థాయిలో కనిపించే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు.నేరాల నివారణలో భాగంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధుల్లో నేరాల నియంత్రణ కోసం రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు.డయల్-100 కాల్స్‌కు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేరుకోవాలని, బాధితుల సమస్యలను ఓపికగా విని వారికి అండగా నిలవాలని సూచించారు. ప్రజల విశ్వాసం పెంపొందించేలా పోలీసులు విధులు నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ప్రశంస పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు జార్జ్, వెంకట రాజా గౌడ్, మహేష్, , రేణుక రెడ్డి, జాన్ రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు, జిల్లా ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన డా. వాజిద్.



**సదాశివపేట. మే 15. (సిరిన్యూస్)**

మల్లికార్జునగిరి మాజీ సర్పంచ్ కీ.శే.లక్ష్మయ్య కూతురు వివాహానికి నాయబ్ గ్రూప్ అధినేత డా.వాజిద్ హాజరై నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో సుఖంగా జీవించాలని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయబ్ గ్రూప్ డైరెక్టర్స్ ధనరాజ్ గౌడ్, అంజయ్య, రాజు, సలీం, అలీ, మతీన్, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిన్నకుంట కట్ట మరమ్మతుల పనులు ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి.



**సదాశివపేట. మే 15. (సిరిన్యూస్)**

సదాశివపేట మండలం బాబిలిగామ గ్రామంలో పిన్నకుంట కట్ట మరమ్మత్తులకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి 07లక్షల రూపాయల ఫండ్ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి , బ్లాక్ అధ్యక్షులు చాట్ల సిద్దన్న , సేవాదళ్ అధ్యక్షులు సందీప్, మండల పార్టీఅధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్, బాబిలిగామ మాజీ సర్పంచ్ గోపాల్ సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మండల నాయకులు మాణిక్ రెడ్డి ,నర్సింలు, రాజు,చింటూ గౌడ్, శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ధర్మారంలో ఘనంగా జరుగుతున్న పెద్దమ్మతల్లి వార్షికోత్సవాలు

**రామాయంపేట, మే 15 (సిరి న్యూస్)**

రామాయంపేట మండల పరిధిలోని డి. ధర్మారం (ప్రగతి) గ్రామంలో కొలువై ఉన్న శ్రీ భువనేశ్వరి మాత పెద్దమ్మతల్లి ఆలయ 23వ వార్షికోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేసింది. స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరం వైశాఖ బహుళ ద్వాదశి గురువారం (14-05-2026) సాయంత్రం 4:00 గంటల నుండి నూతన విగ్రహాలకు అభిషేకం, ఊరేగింపు కార్యక్రమంతో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.వైభవంగా కల్యాణమహోత్సవం, అన్నదానం ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన శుక్రవారం (15-05-2026) త్రయోదశి తిథి సందర్భంగా ఉదయం 8:00 గంటల నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, కుంభాభిషేకం, మండపారాధన, దుర్గానవగ్రహ హోమం, పూర్ణాహుతి, అవభృథం వంటి వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు.అనంతరం ఉదయం 11:00 గంటలకు శ్రీ భువనేశ్వరి మాత పెద్దమ్మతల్లి, పెద్దిరాజుల కల్యాణమహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం 5:00 గంటల నుండి మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు.



**నేడు ఎడ్లబండ్ల ఊరేగింపు.**

ఉత్సవాల ముగింపు రోజైన శనివారం (16-05-2026) ఉదయం 9:00 గంటలకు అమ్మవారికి విశేష పూజలు నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 4:30 గంటల నుండి గ్రామంలో అత్యంత వైభవంగా ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



**సాంస్కృతిక కార్యక్రమాలు.**

ఉత్సవాల సందర్భంగా ప్రముఖ కళాకారులు చుక్కల అయిలయ్య, నిమ్మల ఎల్లయ్య బృందంచే ఒగ్గు కథ ప్రదర్శన భక్తులను ఎంతగానో అలరించింది.ఈ పూజా కార్యక్రమాలను పురోహితులు టి. సుబ్రహ్మణ్యం శర్మ, టి. రాఘవ శర్మల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు.

# సంగారెడ్డిలో నేటి నుంచి మామిడి మేళా

## ఫల పరిశోధన స్థానం డైమండ్ జూబ్లీ వేడుకలు
## విభిన్న రకాల మామిడి పండ్ల ప్రదర్శన
## శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖి

**సంగారెడ్డి, మే 15 (సిరి న్యూస్):**

సంగారెడ్డిలోని ఫల పరిశోధన స్థానం డైమండ్ జూబిలీ వేడుకల సందర్భంగా 16, 17 తేదీల్లో 'మ్యాంగో డైవర్సిటీ ఫేయిర్' (మామిడి మేళా) ఘనంగా నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ రెండు రోజుల వేడుకల్లో భాగంగా విభిన్న రకాల మామిడి పండ్ల ప్రదర్శనతో పాటు, మామిడి సాగులో వస్తున్న కొత్త సాంకేతికతలు మరియు ఆవిష్కరణలపై రైతులు శాస్త్రవేత్తలతో నేరుగా చర్చించే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తాము పండించిన ప్రత్యేకమైన లేదా కొత్త రకాలను, అలాగే మామిడితో తయారు చేసిన ప్రాసెస్డ్ ఉత్పత్తులను ప్రదర్శించవచ్చు. మామిడి ప్రేమికులు, రైతులు మరియు సామాన్య ప్రజలందరికీ ప్రవేశం పూర్తిగా ఉచితమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# యువతి యువకులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.!

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమూల సువాసిని రెడ్డి.!!

**శివంపేట మే 15 ( సిరి న్యూస్ )**

శివంపేట మండల కేంద్రంలోని శాఖ గ్రంధాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి లో భాగంగా మే 11 నుండి 17 వరకు విద్యా వారోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా 15వ తేదీ రోజున గ్రంథాలయ దినోత్సవం గా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారి ఆదేశాల మేరకు శుక్రవారం రోజు శివంపేట శాఖ గ్రంధాలయంలో గ్రంథాలయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసన రెడ్డి హాజరైనారు. జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శివంపేట గ్రంధాలయ పాలకురాలు డి అర్చన ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం శివంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులతో కలిసి పుస్తక ప్రదర్శనను తిలకించారు. స్థానిక సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్,ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డిని ఘనంగా శాలువా తో సన్మానించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయ వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఇస్తున్నామని అన్నారు. గ్రంధాలయాలలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో పాటు, సాహిత్యం, చరిత్ర, విజ్ఞాన శాస్త్రం, నూతన వ్యవసాయ పద్ధతులు, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పలు పుస్తకాలు గ్రంథాలయంలో ఉంటాయని అన్నారు. అనంతరం స్థానిక సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. నేటి యువతీ యువకులు సమయాన్ని సెల్ ఫోన్ కు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. పుస్తకం చదవడంతో ఎన్నో విషయాలు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, స్థానిక సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, శివంపేట గ్రంధాలయ శాఖ గ్రంధాలయ పాలకులు, డి అర్చన, యాదగిరి, శాఖ గ్రంధాలయమునకు విచ్చేసిన పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



# పుస్తక ప్రదర్శన ను ప్రారంభించిన కౌన్సిలర్

**రామాయంపేట, మే 15( సిరి న్యూస్)**



మండల కేంద్రమైన రామాయంపేట పట్టణంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక భాగంగా గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రామాయంపేట మున్సిపాలిటీ ఏడో వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్త పుస్తక ప్రదర్శనలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పుస్తకాలను చదవడం అలవాటుగా పెట్టుకోవాలని సూచించారు. స్థానిక గ్రంథాలయంలో ఎన్నో రకాల పుస్తకాలు ఉన్నాయని, ముఖ్యంగా విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలను ఉంచాలని ఆయన కోరారు. మే నెల 11 -17 వరకు ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లైబ్రరీయన్ M. శంకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాఠకులు, విద్యార్థులు ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కోమటి కుంట సుందరీకరణకు పనులు వేగవంతం





- **రూ 1.20 కోట్లతో మినీ ట్యాంకుబండ్ గా ఏర్పాటు**
- **కట్టపై వాకింగ్ ట్రాక్ వాటర్ ఫాల్స్ విగ్రహాల ఏర్పాటు**
- **వేగవంతంగా పనులు ప్రారంభం**

**నర్సాపూర్ మే 15, (సిరి న్యూస్):**

పట్టణంలో ఉన్న కోమటి కుంట అభివృద్ధి చేయుటకు మున్సిపల్ చైర్మన్ అధికారుల చొరవతో పనులు వేగవంతం చేసింది నర్సాపూర్ –తూప్రాన్ ప్రధాన రహదారి పక్కన కోమటి చెరువు ద్వారా ఒకప్పుడు పంట పొలాల సాగుకు నీరు అందించేది కాలక్రమేన మురికి నీరు రావడంతో చెత్త వేయడంతో అపరి శుభ్రంగా మారింది దుర్వాసనతో చెరువు పక్కన ఉన్న కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు గుర్రపు డెక్క తో చెరువు మొత్తం నిండిపోయింది పట్టణ ప్రగతి లో భాగంగా 15 కోట్లు నిధులు మంజూరు కావడంతో ఈ చెరువు అభివృద్ధికి 1.20 లక్షలు కేటాయించారు చెరువు సుందరీ కరణ హల్లాదకర వాతావరణం ఉంటుందని దీనితో ఈ చెరువు రూపు రేఖలు మారుతాయని పట్టణవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు మురికి నీరు రాకుండా ప్రత్యేక ప్రణాళిక పట్టణంలో 1 ,10,11 వార్డుల నుండి వచ్చే మురికి నీరు ఈ కుంటలోకి రాకుండా ప్రత్యేకంగా ప్రణాళికతో మున్సిపల్ అధికారులు సిద్ధం చేశారు ఈ మురికి నీరును హైదరాబాద్ మెదక్ జాతీయ రహదారి ప్రక్కన ప్రధాన మురికి కాలువలోకి మళ్లించుటకు సిద్ధం చేయనున్నారు దీనితో కుంట పరిశుభ్రంగా ఉంది సమీప జనాలు కాలనీ వాసులకు దుర్వాసన నుండి విముక్తి పొందునున్నారు కట్టపై వాకింగ్ ట్రాక్ విగ్రహాలు ఏర్పాటు కోమటి కుంట కట్టను విస్తరించి దానిపై వాకింగ్ ట్రాక్ మహానుభావుల విగ్రహాలు ఏర్పాటు వాటర్ ఫాల్స్ పచ్చని చెట్లు ఓపెన్ జిమ్ ఏర్పాటుతో సాయంత్రం వేళలో అల్హాద వాతావరణం కల్పించాలని లక్ష్యంతో పనులు ప్రారంభం అయినవి ఈ చెరువు అభివృద్ధితో నర్సాపూర్ రూపురేఖలు మారునున్నాయి నర్సాపూర్ పట్టణ అభివృద్ధి ప్రధాన ధ్యేయం అని పట్టణ అభివృద్ధికి కేటాయించిన 15 కోట్ల రూపాయలతో కోమటి కుంటకు 1.20 కోట్లు రాయ రావు చెరువుకు 1.20 కోట్లతో సుందరీకరణ చేసి పర్యటక కేంద్రంగా తీర్చి దిద్దాలనే సంకల్పంతో ఉన్నామని చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి సిసి రోడ్ లు మురికి కాలువలు నిర్మించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అందరూ సహకరించి పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె అన్నారు ----లక్ష్మి రాజు యాదవ్ మున్సిపల్ చైర్మన్

# యువతి యువకులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.!

- **జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమూల సువాసిని రెడ్డి.!!**

**శివంపేట మే 15 ( సిరి న్యూస్ )**

శివంపేట మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి లో భాగంగా మే 11 నుండి 17 వరకు విద్యా వారోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా 15వ తేదీ రోజున గ్రంథాలయ దినోత్సవం గా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారి ఆదేశాల మేరకు శుక్రవారం రోజు శివంపేట శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసన రెడ్డి హాజరైనారు. జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శివంపేట గ్రంథాలయ పాలకురాలు డి అర్చన ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం శివంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులతో కలిసి పుస్తక ప్రదర్శనను తిలకించారు. స్థానిక సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్,ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డిని ఘనంగా శాలువా తో సన్మానించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయ వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఇస్తున్నామని అన్నారు. గ్రంథాలయాలలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో పాటు, సాహిత్యం, చరిత్ర, విజ్ఞాన శాస్త్రం, నూతన వ్యవసాయ పద్ధతులు, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పలు పుస్తకాలు గ్రంథాలయంలో ఉంటాయని అన్నారు. అనంతరం స్థానిక సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. నేటి యువతీ యువకులు సమయాన్ని సెల్ ఫోన్ కు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. పుస్తకం చదవడంతో ఎన్నో విషయాలు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, స్థానిక సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, శివంపేట గ్రంథాలయ శాఖ గ్రంథాలయ పాలకులు, డి అర్చన, యాదగిరి, శాఖ గ్రంథాలయమునకు విచ్చేసిన పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల త్యాగాలకు దక్కనున్న గౌరవం!

- **వారి గుర్తింపునకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు**
- **ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు చైర్మన్**
- **సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జీఓ జారీ**
- **దశాబ్దాల డిమాండ్‌పై స్పందించిన ప్రభుత్వం**
- **కేసులు, జైలు శిక్షలు, ప్రాణత్యాగం చేసిన వారి వివరాల సేకరణపై ప్రత్యేక దృష్టి**

**హైదరాబాద్, మే 15 (సిరి న్యూస్):**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొని ప్రాణత్యాగం చేసిన వారు, జైలు జీవితం గడిపిన వారు, వివిధ కేసుల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యమకారులను గుర్తించి వారిని గౌరవించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉద్యమకారుల గుర్తింపు కోసం ఒక ప్రత్యేక కమిటీని నియమిస్తూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి సభ్యులుగా ఉంటారు. సాధారణ పరిపాలన శాఖ పొలిటికల్ సెక్రటరీ ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ కమిటీ ప్రధానంగా ఉద్యమ కారులను గుర్తించేందుకు అవసరమైన స్పష్టమైన ప్రమాణాలను రూపొందిస్తుంది. ఆ ప్రమాణాల ఆధారంగా అర్హులతో కూడిన తుది జాబితాను సిద్ధం చేసి, వారికి ఎలాంటి గుర్తింపు కార్డులు, గౌరవం, ప్రభుత్వ పరమైన సౌకర్యాలు కల్పించాలనే అంశాలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుంది. ఈ ప్రక్రియ కోసం కమిటీ ఏ శాఖ నుంచి అయినా సమాచారాన్ని సేకరించవచ్చని, అధి కారులతో సమావేశాలు నిర్వహించవచ్చని ప్రభుత్వం పేర్కొంది. వీలైనంత త్వరగా ఈ నివేదికను అందించి, ఉద్య మకారుల త్యాగాలకు అధికారికంగా గుర్తింపు దక్కేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

# విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించాలని, పుస్తక పఠనమే విజ్ఞానానికి మార్గం



**డీఈఓ రమేష్ కుమార్**

**కల్వకుర్తి,మే 15 (సిరి న్యూస్):**

గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో విద్యా వారోత్సవాల ఉత్సాహం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సంద ర్భంగా శుక్రవారం విద్యా వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్క రించుకుని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యా యులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాల యాలు విద్యా వ్యవస్థలో జ్ఞాన కేంద్రాలుగా కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. విద్యా ర్థుల్లో పఠన అలవాటును పెంపొందించడం ద్వారా వారి సృజనాత్మకత, విశ్లేషణా సామర్థ్యం, ఆలోచనా శక్తి అభివృద్ధి చెందుతుందని ఆయన వివరించారు. “పుస్తకాలు మనకు నిజమైన మార్గద ర్శకులు. తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని మరింత విస్తరించాలంటే గ్రంథాలయ పఠనం అత్యంత అవసరం” అని రమేష్ కుమార్ అన్నారు. ఆధునిక సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా పుస్తకాల ద్వారా లభించే లోతైన జ్ఞానానికి ప్రత్యామ్నాయం లేదని ఆయన స్పష్టం చేశారు.విద్యార్థులు రోజువారీ జీవితంలో కనీసం కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని, అందుబా టులో ఉన్న పుస్తకాలు, రిఫరెన్స్ మెటీరి యల్‌ను ఉపయోగించుకోవడం ద్వారా తమ లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని ఆయన తెలిపారు.గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రతి విద్యార్థికి సులభంగా జ్ఞానం అందించాలనే లక్ష్యంతో గ్రంథాలయ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. నోడల్ అధికారి కురుమయ్య, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కిరణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయించిన వ్యక్తిపై కేసు నమోదు

## కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తి..

**కల్వకుర్తి, మే (సిరి న్యూస్)::**




కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాలా గ్రామ శివారులో సూర్యలత స్పిన్నింగ్ మిల్లులో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా నిర్వహించిన దాడులలో ఒడిశా కు చెందిన సూర్యకాంత్ దిందాని వ్యక్తి వద్ద 10 గ్రాముల గంజాయి పట్టు పడడంతో అతని పై కేసు నమోదు చేయడంతో శుక్రవారం ముద్దాయిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ అతనికి 14 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ కురుమూర్తి మీడియాకు వివరాలను వెల్లడించారు.

# వంగూరు ఎస్ఐ మాధవ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన రాష్ట్ర అఖిలభారత వర్కింగ్ ప్రెసిడెంట్ గండోజు గంగాధర్

**కల్వకుర్తి, మే 15 (సిరి న్యూస్):**



కల్వకుర్తి ఎస్ఐగా విధుల నిర్వహించిన ఎస్ఐ మాధవరెడ్డి కల్వకుర్తి పట్టణ ప్రజల శాంతి భద్రతల విషయంలో బాధ్యత వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులను నిర్వహిం చారని ప్రజలతో రాజకీయ పార్టీ నాయకులతో ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవ హరించారని విధుల పట్ల అంకిత భావంతో పని చేస్తూ ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారిలో చైతన్య తీసుకొచ్చారని ముఖ్యంగా ప్రమాదాలపై స్పందిస్తూ ఎప్ప టికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచారని కల్వకుర్తి ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎస్ఐ మాధవరెడ్డి మంచి వ్యక్తిగా గుర్తింపు పొంది ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని రాష్ట్ర అఖిలభారత వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గండోజు గంగాధర్ అన్నారు. ఈ సందర్భంగా వంగూరు ఎస్ ఐ గా బదిలీపై వెళ్లిన ఎస్ఐ మాధవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ కు వివాహ వేడుకల శుభాకాంక్షలు

## వార్డు కౌన్సిలర్ కోడెల లలిత గణేష్ యాదవ్.



**కల్వకుర్తి, మే 15 (సిరి న్యూస్):**

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్ వివాహ వేడుకల సందర్భంగా శుక్రవారం కల్వకుర్తి 8వ వార్డు కౌన్సిలర్ కోడెల లలిత గణేష్ యాదవ్ ఆయన నివాసానికి వెళ్లి స్వీట్ తినిపించి వివాహ వేడుకల శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఉన్నారు.

# వంగూర్ ఎస్ఐ మాధవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ..







**కల్వకుర్తి, మే 15 (సిరి న్యూస్):**

వంగూర్ ఎస్ఐ మాధవ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం పలువురు శుభా కాంక్షలను తెలిపారు. కల్వకుర్తి ఎస్ఐగా విధులు నిర్వహించి కల్వకుర్తి ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకున్న మాధవరెడ్డి ఇటీవల వంగూరు ఎస్సైగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా వంగూరు పోలీస్ స్టేషన్లో కల్వకుర్తి తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బీచాని బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సిపిఐ నాయకులు పులిజాల పరుశురాములు ఎస్ఐ మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అయ్యో ఎవరూ పట్టించుకోవట్లేదు..



కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బాలీవుడ్ నటి అలియా హొయలొలికించారు. అయితే, ఈ వేడుకలో ఆమెపై కొన్ని విమర్శలు వచ్చాయి. తాజాగా కొందరు ఆమెను ట్రోల్ చేయగా.. వాళ్లకు అలియా (Alia Bhatt) తన స్టైల్‌లో కౌంటర్ ఇచ్చారు. తన ఫ్యాషన్ ఎంపికలతో అందరి దృష్టిని ఆమే ఆకర్షించగా.. రెడ్ కార్పెట్‌పై అంతర్జాతీయ ఫొటోగ్రాఫర్లు ఆమెను పట్టించుకోలేదని సోషల్ మీడియాలో కొన్ని పోస్ట్‌లు, వీడియోలు వైరల్ అయ్యాయి. “అయ్యో పాపం.. మిమ్మల్ని అక్కడ ఎవరూ గుర్తించలేదు” అని ఒక నెటిజన్ కామెంట్ పెట్టగా.. దీనికి అలియా రిప్లై పెట్టారు. “అయ్యో పాపం అనే మాట ఎందుకులెండి.. మీరు నన్ను గుర్తించారు కదా..!” అని చమత్కారంగా సమాధానమిచ్చారు. ఈ రిప్లై వైరల్ అవుతుండగా.. ట్రోలర్స్‌కు ఎలా బుద్ధి చెప్పాలో మీకు బాగా తెలుసంటూ అలియాను ప్రశంసిస్తున్నారు. మే 12 నుంచి 23 వరకు కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ (Cannes 2026) ఫ్రాన్స్ వేదికగా జరుగుతుంది. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు వారి ఫ్యాషన్ దుస్తులతో ఆకర్షించారు.

**కేన్స్‌లో ఊర్వశీ రౌతేలా లుక్..**

అలియా భట్ రెడ్ కార్పెట్‌పై మెరవగా.. మరో నటి ఊర్వశీ రౌతేలా లుక్ బాగా వైరలైంది. ఊర్వశీ లుక్ కేన్స్ చరిత్రలోనే అత్యంత విలువైనదని ఫ్యాషన్ నిపుణులు చెప్పారు. ఆమె ధరించిన క్రిస్టల్ గౌను ధర దాదాపు రూ.1,491 కోట్లు ఉంటుందని సమాచారం.

టాలీవుడ్, బాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలైన స్టార్ హీరోయిన్ కియారా అద్వానీ.. ఏం మాట్లాడినా అది క్షణాల్లో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ప్రస్తుతం నటుడు సిద్ధార్థ్ మల్హోత్రాతో సంతోషకరమైన వైవాహిక జీవితాన్ని గడుపుతున్న ఈ బ్యూటీ, తాజాగా తన కూతురి భవిష్యత్తు, డేటింగ్ సంస్కృతిపై చేసిన కొన్ని బోల్డ్ కామెంట్స్ ఇండస్ట్రీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ఈ సందర్భంగా భవిష్యత్తులో తన కూతురు సరయా రిలేషన్‌షిప్స్ విషయంలో మీరెలా వ్యవహరిస్తారు అనే ప్రశ్న కియారాకు ఎదురైంది. దానికి ఆమె స్పందిస్తూ..

‘నా కూతురికి మేము ఎలాంటి రూల్స్ పెట్టము. ఆమె ఒకరితోనే కాకుండా జీవితంలో ఎంతమందితోనైనా డేటింగ్ చేయొచ్చు, ఆఖరికి పెళ్లి చేసుకోకపోయినా మాకు ఎలాంటి అభ్యంతరం లేద. ఎందుకంటే ‘డేటింగ్ చేసిన ప్రతి ఒక్కరినీ పెళ్లి చేసుకోవాలనే నియమం లేదు. ఎదిగే క్రమంలో మనం పెట్టుకునే సంబంధాలు మనకు ఎన్నో పాఠాలను నేర్పిస్తాయి, ఒక మంచి మనిషిగా మనల్ని మారుస్తాయి. జీవితాన్ని పూర్తిగా అనుభవించాలి, ఇందులో ప్రతి ఒక్కరూ పొరపాట్లు చేస్తారు.. వాటి నుంచే నేర్చుకుంటారు. నా విషయంలో కూడా అలాగే జరిగింది, చివరికి సిద్ధార్థ్ రూపంలో నాకు సరైన వ్యక్తి దొరికాడు’ అని కియారా చెప్పుకొచ్చారు. కూతురి విషయంలో తాము ఒక స్నేహితురాలిగా ఉంటామని ఆమె స్పష్టం చేశారు. కానీ

కియారా అద్వానీ మాట్లాడిన ఈ వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ కావడంతో నెటిజన్లు ఆమెపై తీవ్రంగా మండిపడుతున్నారు. “సెలబ్రిటీలు పబ్లిక్ ప్లాట్‌ఫామ్స్‌లో మాట్లాడేటప్పుడు భారతీయ సంస్కృతిని గుర్తుంచుకుని, కొంచెం బాధ్యతగా మాట్లాడాలి” అని కొందరు హితవు పలుకుతుండగా.. “సమాజానికి ఇలాంటి పశ్చాత్య సంస్కృతిని (Western Culture) అలవాటు చేయకండి” అని మరికొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, కియారా కేవలం ఒక తల్లిగా తన కూతురి వ్యక్తిగత స్వేచ్ఛ గురించి మాత్రమే మాట్లాడిందని ఆమె అభిమానులు మద్దతుగా నిలుస్తున్నారు.

## ప్రతి రిలేషన్ మనకు.. ఏదో ఒక పాఠం నేర్పుతుంది..





## ‘ధురంధర్ 2’ OTT రిలీజ్‌పై ట్విస్ట్..


రణ్‌వీర్ సింగ్ హీరోగా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ ‘ధురంధర్ 2’ ఓటీటీ రిలీజ్ విషయంలో భారతీయ ప్రేక్షకులకు షాక్ తగిలింది. ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తుండగా, విదేశాల్లో మాత్రం ఇప్పటికే స్ట్రీమింగ్ ప్రారంభమైంది. నెట్‌ఫ్లిక్స్ ఓవర్సీస్ హక్కులను దక్కించుకోవడంతో, ఇండియా మినహా మిగిలిన దేశాల్లో ఈ మూవీ అందుబాటులోకి వచ్చేసింది. కానీ, మన దేశంలో మాత్రం డిజిటల్ రిలీజ్‌కు బ్రేక్ పడటంతో అభిమానులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

మనదగ్గర ‘ధురంధర్ 2’ ఓటీటీ హక్కులను జియోహాట్‌స్టార్ సొంతం చేసుకుంది. అయినప్పటికీ, ఇండియాలో స్ట్రీమింగ్ ఆలస్యం కావడం వెనుక ప్రధానంగా ఐపీఎల్ 2026 సీజన్ ఒక కారణంగా కనిపిస్తోంది. ప్రస్తుతం జియోహాట్‌స్టార్‌లో ఐపీఎల్ ప్రసారాలు జరుగుతుండటంతో, అదే సమయంలో ఈ భారీ చిత్రాన్ని రిలీజ్ చేస్తే వ్యూయర్‌షిప్ దెబ్బతింటుందని సంస్థ భావిస్తున్నట్లు సమాచారం. అందుకే ఐపీఎల్ హడావిడి తగ్గాక లేదా పూర్తయ్యాక మాత్రమే ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఓటీటీ రిలీజ్ ఆలస్యం కావడానిరి మరో ముఖ్య కారణం..

ఈ సినిమాకు థియేటర్లలో లభిస్తున్న ఆదరణ. మార్చి 19, 2026న విడుదలైన ‘ధురంధర్ 2’ ఇప్పటికీ పలు కేంద్రాల్లో విజయవంతంగా ప్రదర్శించబడుతోంది. బాక్సాఫీస్ వసూళ్లు ఇంకా నిలకడగా వస్తుండటంతో, నిర్మాతలకు లాంగ్ రన్ ఇచ్చే ఉద్దేశంతో డిజిటల్ స్ట్రీమింగ్‌ను వాయిదా వేసినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. థియేటర్ రన్ పూర్తిగా ముగిసిన తర్వాతే జియోహాట్‌స్టార్ నుంచి అధికారికంగా ఓటీటీ డేట్ ప్రకటించే అవకాశం ఉంది.

## టామ్ క్రూజ్ చిత్రం కోసం తెలుగు దర్శకుడు?

విజయవంతమైన ‘మిషన్ ఇంపాజిబుల్’ చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు హాలీవుడ్ కథానాయకుడు టామ్ క్రూజ్. ప్రస్తుతం ఆయన ‘డిగ్గర్’ అనే సినిమాతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ హాలీవుడ్ చిత్రం అక్టోబరు 2న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈలోగానే తన తదుపరి సినిమాకి సంబంధించి ఆసక్తికర వార్త బయటకొచ్చింది. ఇప్పుడాయన పారామౌంట్ పిక్చర్స్ సంస్థలో ‘డూపెల్‌గాంగర్’ అనే స్పై థ్రిల్లర్ చిత్రం చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. దీన్ని తెలుగు మూలాలున్న యువ దర్శకుడు అనీష్ చాగంటి తెరకెక్కించే అవకాశముందని హాలీవుడ్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. 2018లో వచ్చిన ‘సెర్చింగ్’ అనే చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు అనీష్. ఆయన.. డాన్ ఫ్రే కలిసి రాసిన ‘డూపెల్‌గాంగర్’ స్క్రిప్ట్‌నే పారామౌంట్ సంస్థ కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఇప్పుడా స్పై థ్రిల్లర్ కథతోనే టామ్ క్రూజ్‌ని అనీష్ సంప్రదించినట్లు తెలిసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ విషయమై వీళ్లిద్దరి మధ్య పలుమార్లు చర్చలు జరిగినట్లు సమాచారం.




దీనిపై టామ్ నుంచి సూత్రప్రాయంగా అంగీకారం లభించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

## మెగా ఫోన్ పట్టిన టాలీవుడ్ హీరో..
# బర్త్‌డే స్పెషల్ సర్‌ప్రైజ్


ఇప్పటివరకూ నటుడిగా, గాయకుడిగా, గేయరచయితగా తన ప్రతిభను చాటుకున్న రామ్‌పోతినేని.. ఇప్పుడు దర్శకుడిగా తొలి చిత్రాన్ని రూపొందించేందుకు సిద్ధమయ్యారు. తన 23వ సినిమాకు తానే దర్శకత్వం వహిస్తున్నట్లు ప్రకటించారు. నేడు తన పుట్టినరోజు సందర్భంగా స్వీయ దర్శకత్వంలో రానున్న సినిమా విశేషాలు పంచుకున్నారు.

ప్రస్తుతానికి ‘#RAPO23’గా ఈ సినిమా ప్రచారంలో ఉంది. సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కించనున్నారు. ‘రాపో సినిమాటిక్స్’ బ్యానర్‌పై కృష్ణ పోతినేని దీన్ని నిర్మించనున్నారు. ఇందులో రామ్ ‘వీర’ పాత్రలో కనిపించనున్నారు. లెదర్ జాకెట్‌తో వెనకవైపు నిలబడి ఉన్న ఆయన లుక్ స్టైలిష్‌గా ఆకట్టుకుంటోంది. పోస్టర్‌ను పంచుకుంటూ ‘ఒంటరి తోడేలు కథ ఇది’ అనే ట్యాగ్‌లైన్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ కథను కూడా రామ్ స్వయంగా సిద్ధం చేసినట్లు సమాచారం. జూన్‌లో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించి, డిసెంబర్‌లో సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు.




## తనకు కాబోయే భర్త ఎలా ఉండాలో చెప్పిన అనన్య నాగళ్ల..

‘మల్లేశం’ సినిమాతో టాలీవుడ్‌కి హీరోయిన్‌గా పరిచయమై మంచి గుర్తింపు తెచ్చుకుంది అనన్య నాగళ్ల. ఆ తర్వాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ‘వకీల్ సాబ్’ సినిమాలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్ చేసి విపరీతమైన పాపులారిటీ రాబట్టుకుంది. ఆ తర్వాత పలు చిత్రాల్లో తన నటన, అందంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ప్రస్తుతం వరుసగా సినిమా అవకాశాలు దక్కించుకుంటున్న అనన్య.. సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటోంది. ఇన్ స్టా గ్రామ్‌లో సబ్‌స్క్రిప్షన్ ఫీచర్ ద్వారా తన పర్సనల్ విశేషాలను పంచుకుంటూ భారీగానే సంపాదిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో భాగంగా అనన్య తన వ్యక్తిగత జీవితం, తన ఇష్టాయిష్టాల గురించి ఓపెన్‌గా మాట్లాడి కొన్ని ఆసక్తికరమైన విషయాలను బయటపెట్టింది. చిన్నప్పటి నుంచి నాకు సూపర్ స్టార్ మహేష్ బాబు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సినిమాలు చూడటం అంటే చాలా ఇష్టం. నా క్రష్ మాత్రం టాలీవుడ్ యంగ్ హీరో నాగశౌర్య’’ అని చెప్పింది. ఇక తన పెళ్లి, కాబోయే భర్త గురించి మాట్లాడుతూ.. "నాకు కాబోయే వాడు చాలా నిజాయితీగా ఉండాలి. ప్రస్తుతం అలాంటి సరైన వ్యక్తి కోసం నేను ఎదురుచూస్తున్నాను. అయితే సినిమా ఇండస్ట్రీకి చెందిన వ్యక్తులతో రిలేషన్‌షిప్‌లో ఉండటం అంటే నాకు కొంచెం భయం" అని తన మనసులోని మాటను బయటపెట్టింది. ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్లు



ఎదుర్కొనే 'క్యాస్టింగ్ కౌచ్' (లైంగిక వేధింపులు) గురించి అనన్య స్పందిస్తూ.. తనకు ఇప్పటివరకు ఇండస్ట్రీలో అలాంటి చేదు అనుభవాలు ఏమీ ఎదురుకాలేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి.

## వయసు పెరగడం రాత్రికి రాత్రే జరగదు..



సినీ ఇండస్ట్రీలో సీనియర్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి టబు ప్రస్తుతం అక్కినేని నాగార్జున 100వ సినిమాలో కీలక పాత్రలో నటిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని నటీమణుల వయసు, బాడీ షేమింగ్‌పై జరుగుతున్న విమర్శల గురించి స్పందించి సంచలన వ్యాఖ్యలు చేసింది. హీరోయిన్ల వయసు పెరగడంపై సోషల్ మీడియాలోనూ, బయటా వస్తున్న కామెంట్స్ తనను బాధించాయని టబు అన్నారు. "మన వయసు గురించి మనకంటే ఎదుటి వారికే ఎక్కువ ఆసక్తి ఉంటుంది. ఏదో రాత్రికి రాత్రే ముసలివాళ్లం అయిపోతామని కొందరు అనుకుంటారు. కానీ అది నిజం కాదు. వయసు మళ్లడం అనేది ఒక సహజమైన ప్రక్రియ. అది ప్రతిరోజూ మన శరీరంలో జరిగే మార్పు.

నిన్న 20 ఏళ్ల వయసులో నిద్రపోయి, ఈరోజు ఉదయాన్నే 45 ఏళ్ల వ్యక్తిలా నిద్రలేవం కదా" అని ఆమె లాజిక్‌గా ప్రశ్నించారు. ఈ ప్రక్రియను గౌరవించాల్సింది పోయి, విమర్శించడం సరికాదని అన్నారు. ఇక సినిమాలు రిజెక్ట్ చేసే విషయంలో తన పద్ధతి ఏంటో టబు చాలా స్పష్టంగా చెప్పారు. "చాలామంది నాకు ఒక సలహా ఇస్తుంటారు.. ఏదైనా చిత్రంనచ్చకపోతే డేట్స్ ఖాళీ లేవని అబద్ధం చెప్పి తప్పుకోమని అంటారు. కానీ అబద్ధాలు చెప్పడం నా వల్ల కాదు. నాకు కథ నచ్చకపోతే మొహం మీదే నచ్చలేదు అని చెప్పేస్తాను. అదే నా పద్ధతి. అసలు కారణం చెప్పకుండా తప్పించుకోవడం నాకు ఇష్టం ఉండదు" అని తెలిపారు. మొత్తానికి, హీరోయిన్ల వయసు గురించి అనవసరంగా చర్చించే వారికి టబు గట్టి కౌంటర్ ఇచ్చారని చెప్పవచ్చు. ఆమె చెప్పిన విషయాలు ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశంగా మారాయి.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.